

ఆర్ఒ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని సూర్యారావుపేటలో ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులు రూ.10 లక్షలతో ఆర్ఒ ప్లాంట్ నిర్మాణానికి ఎన్‌జిఒ మేనేజర్ స్వర్ణలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ పి.పద్మ, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావులు, సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి మంగళవారం భూమి పూజ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఒఎన్‌జిసి గ్రామ ప్రజల సౌకర్యార్థం చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పినపల్ల సర్పంచ్ సంగీత సుభాష్, ఎఎంసి వైస్ ఛైర్మన్ కేతా రాంబాబు, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు రామానుజల శేషగిరిరావు, మాజీ సర్పంచ్ కాలా సాయిబాబు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు కాలా జయరాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కాలా ప్రసాద్, కాలా సూరిబాబు, మానేపల్లి శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఈ నెల 15న నిర్వహించే స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికా రులకు సూచించారు మంగళవా రం స్థానిక కలెక్ట రేట్ గోదా వరి సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికా రులతో నిర్వహించిన సమావేశంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆయన సమీక్షించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలాఏర్పాట్లు చేయా లన్నారు. వేడుకలు నిర్వ హించే జిఎంసి బాలయోగి స్టేడియం ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందు కు చర్యలు తీసుకోవాలన్నా రు. వేడుకల నిర్వహణకు వేదికను తగిన విధంగా అలంకరించి సిద్ధం చేయాలన్నారు. సెట్టింగ్ ఏర్పాట్లు, విఐపిలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర ఏర్పాటు చేయాలని సంబంధిత అధి కారులకు సూచించారు. దేశభక్తి పెంపొందించేలా విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు వినూత్న తరహాలో అందరిని ఆకర్షించేలా నిర్వహించాలన్నారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అతిథులకు స్నాక్స్ ఏర్పాటు చేయాల న్నారు. తాగునీటి సౌకర్యాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు స్పష్టంగా ప్రతిబింబింప చేసే విధంగా, శకటాల ప్రదర్శన ఆకర్ష ణీయంగా ఉండాలన్నారు. ఆహ్వాన పత్రికలను ప్రొటోకాల్ ప్రకారం గౌరవ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎంఎల్‌సిలు, శాసన సభ్యులు, తదితర ప్రజా ప్రతినిధులకు అందజేయాలన్నారు. యంత్రాంగంలోని ప్రభుత్వ శాఖల్లో విధి నిర్వహణలో ఉత్తమంగా పనిచేస్తున్న ఉద్యోగులను గుర్తించి వారి పేర్లను ప్రశంసాపత్రాలు జారీకి ప్రతిపాదించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తది తరులు పాల్గొన్నారు.



అధికారులలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

టిడ్కో లబ్ధిదారుల సమస్యలన పరిష్కారానికి చర్యలు

టిడ్కో గృహ సముదాయ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించడానికి అని చర్యలు చేపడతామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. మంగళవారం పురపాలక సంఘం పరిధిలో ఇళ్లులేని నిరుపేదల కోసం మండల పరిధిలో బోడసకుర్రు గ్రామంలో నిర్మించిన గృహ సముదాయ లబ్ధిదారులతో మాట్లాడి అడిగి సమస్యలను తెలుసుకున్నారు. టిడ్కో ఇళ్ల గృహ సముదాయాలలో ఉన్న సమస్యలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారుల సమస్య అయిన వాటర్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, అదేవిధంగా ఎస్‌టిపిని మురుగునీరు బయ టకు వెళ్లేందుకు మార్గాన్ని సూచించడం జరుగుతుందన్నారు. టిడ్కో గృహ సముదాయానికి పది మీటర్ల దూరంలో ఉన్న రోడ్డుకు అదనపు అప్రోచ్ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణానికి భూసేకరణ చేపడతామని తెలిపారు. త్వరలో ఒక సమావేశాన్ని కలెక్టరేట్ నందు నిర్వహించి సమస్యలు పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాననిలబ్ధి దారుల సమస్యల న్నింటికీ పరిష్కార మార్గాలు సూచిం చడం జరుగు తుం దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ కె.మాధవి, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, తహశీల్దార్ అశోక్ ప్రసాద్, టిడ్కో ఎఇ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు సైబర్‌క్రైమ్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి టిఎస్ఆర్‌కె ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వస్తున్న ఫోన్ కాల్స్ గాని, చాటింగ్ గాని చేసే ఇబ్బందులు తప్పవని అన్నారు. ఈవిటీజింగ్ జోలికి విద్యార్థిని, విద్యార్థులు ఎవరు పోకూడదని సూచించారు. మహిళలపై నేరాలు నేడు అధికంగా జరుగుతున్నాయని, ప్రతి మహిళ తమ సెల్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించిన సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కే.వి.ఆర్.ఎన్ నరసింహారావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, ఎ.కరుణ ప్రవీణ్, పట్టణ సిఐ పి.వీరబాబు, ఎస్ఐ కిషోర్, కళాశాల సిబ్బంది యలాంగి వరప్రసాద్, ఎండి శ్రావణి దిలీప్, సంసోన్, వెంకట్, శ్రీనివాస్, వెంకటేష్, అరుణ్, వాణి, దివ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

శక్తి కార్యక్రమంపై

మహిళలకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న శక్తి కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమలాపురం మండలం ఇందుపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో శక్తి ప్రోగ్రాం పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం ఎల్.రాణి అధ్యక్షత వహించగా డిఎస్‌పి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం శక్తి ప్రోగ్రాంను అమలు చేస్తుందని వివరించారు. పిల్లలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు, సైబర్ నేరాలను నియంత్రించేందుకు, వరకట్నం, గృహహింస వేధింపుల నుంచి బయటపడేందుకు, మహిళ అక్రమ రవాణాను నిరోధించేందుకు ఈ శక్తి యాప్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. శక్తి యాప్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డిఎస్‌పి సూచించారు. అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్, ఎస్ఐలు శేఖర్ బాబు, గంగాభవాని, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు వివరించారు.

ఆలమూరు: పుట్టిన బిడ్డకు అత్యంత శ్రేష్టమైనవి తల్లిపాలని, అవి వారికి అమృతంతో సమానమైనవని పిహెచ్‌సి వైద్యాధికారి ఎన్.లక్ష్మిస్నేహ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వై.అరుంధతి అన్నారు. మంగళవారం నర్సిపూడి సెక్టార్ పరిధిలోని చొప్పెల్ల సచివాలయం లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి, గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ డి.చంద్రకళ బాపనయ్య, పంచాయతీ కార్యదర్శి కె.వెంకటలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ ఏఆర్బి మణి, ఎఎన్ఎం పి.గాయత్రి జిఎంఎస్‌కె డి.ధనవేణి, అంగన్‌వాడీలు ఎస్.దుర్గా, డి.శ్యామల, పి.దుర్గా, ఎల్.అనంత లక్ష్మి, జి.దుర్గా, జి.సుజాత, బి.మార్తమ్మ, ఆశాలు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రావులపాలెం:** బిడ్డకు తల్లి పాలు అమృతం వంటివని కొత్తపేట సిడిపిఒ ఎ.గజలక్ష్మి అన్నారు. మంగళవారం గోపాలపురం సెక్టార్ దేవరపల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ ఫాతిమాబీబీ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో గజలక్ష్మి పాల్గొన్నారు. సిడిపిఒ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని శారీరక, మానసిక ఎదుగుదల కు అవసరమైన పోషకాలు సమపాళ్లలో ఉంటాయన్నారు. అనంతరం వెల్ బేబీ షో నిర్వహించి ఆరోగ్య వంతమైన బిడ్డకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

'మత్తు'కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని అంగర ఎస్ఐ హరీష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కపిలేశ్వరపురం జడ్‌పి ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ప్రభావాలు, వాటి నుంచి నివారణ, తదితర అంశాలపై ఆయన విద్యార్థిని, విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, మహిళా భద్రత, తదితర వాటిపై విద్యార్థులకు వివరించారు. వాటిపై విద్యార్థులతో చర్చించారు. మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని, జీవితాలను చీకటిమయం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది, శక్తి టీం మహిళా కానిస్టేబుల్ విజయలక్ష్మి, కానిస్టేబుల్ సత్యనారాయణ, విద్యార్థులు, పాల్గొన్నారు.

టింబర్ వర్తకుల సమావేశం

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక టింబర్ బాంబూ అండ్ సామిల్స్ అసోసియేషన్ భవనం లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా టింబర్ బాంబూ సామిల్స్ మర్చంట్ కలప వర్తకుల సమావేశస్త మంగళవారం నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు పోతంశెట్టి కనికిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో టింబర్ వర్తకులు సమస్యలు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కొత్త జిఒలపై చర్చించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చాలామంది కర్ర గుమ్మాలు తగ్గించి యుపిసి సిమెంట్ డబ్ల్యూ పిసి పెట్టుకొంటున్నారని అన్నారు. ఈ కారణంగా టింబర్ వ్యాపారంతగ్గిందన్నారు. కలప వ్యాపారంలో ఈ మధ్య వస్తున్న సమస్యలు గురించి చర్చించారు. వర్తకులు ఇండియన్ కలపను మాత్రమే అమ్మవలెనని తీర్మానించారు. తూర్పు గోదావరి జిల్లా జనరల్ సెక్రటరీ ఎం.గణేష్ తీర్మానం ప్రవేశపెట్టగా అందరూ బలపర్చారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టింబర్ యార్డ్ గౌరవ అధ్యక్షుడు తెల్ల సుబ్బారావు, ఉపాధ్యక్షులు యన్నం రామా రావు చౌదరి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ జనరల్ సెక్రటరీ ద్వారా రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా టింబర్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మారిసీడి సత్య అర్జునరావు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రటరీ తోటకూర వెంకట రమణా రావు, చిర్ల కనికి రెడ్డి, వానపల్లి శ్రీనివాస్, మామిడిశెట్టి గోవిందు, గూటం జాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ సమన్వయంతో, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్స్‌లకు ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా రెండో రోజైన మంగళవారం ముమ్మిడివరం వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణలో భాగంగా కందికుప్పలోని రైతు క్షేత్రంలో ఫీల్డ్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా మెంటర్ శాంత కుమారి ప్రకృతి సేద్యంలో జీవ వైవిధ్యమైన వివిధ రకరకాల కూరగాయలను క్రమ పద్ధతిలో నాటడం ద్వార అధిక దిగుబడులతో పాటు ఆదాయాన్ని సాధించే పద్ధతులను వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు గౌతమ్ కుమార్ పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో నేచరల్ ఫార్మింగ్ అసోసియేట్ (ఎన్ఎఫ్ఎ) అనంతకుమార్, వ్యవసాయ అధికారులు వాణి, మృదుల, ఎం.టి, దుర్గారావు, ఏడుకొండలు, మూడు మండలాల విఎఎ లు, విహెచ్ఎలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సదస్సు

రామచంద్రపురం: తాళ్లపొలం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు వ్యవసాయ అధికారులు సదస్సు నిర్వహించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం లో భాగంగా దీన్ని ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ అధికారి పివిఆర్.మణిదీప్ మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని, క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం ఆగస్టు 15వ తేదీలోపు చెల్లించుకోవాలి తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎ వి.నాగ కుమార్ మాట్లాడుతూ రైతులు అందరు తప్పనిసరిగా ఎరువులు వాడకం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు,ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న సిఇఒ కృష్ణమూర్తి

జిల్లా ఉత్తమ సొసైటీ గా వెలగతోడు పిఎసిఎస్

ప్రజాశక్తి - మండపేట

వెలగతోడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పిఎసిఎస్) డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి 2024-25 సంవత్సరానికి గాను ఉత్తమ సొసైటీగా ఎంపికయ్యి, అవార్డు సాధించింది. నూరు శాతం బకాయిలు వసూలు చేసినందుకు ఉత్తమ సొసైటీ అవార్డుకు ఎంపికైనట్లు సిఇఒ వంక కృష్ణమూర్తి తెలిపారు. ఈనెల4న రాత్రి విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్(ఆప్కాబ్) 62 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర సహకార శాఖ మంత్రి కింజారపు అచ్చెంనాయుడు చేతుల మీదుగా రూ.20 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్(అవార్డు)ను సొసైటీ సిఇఒ వంకా కృష్ణమూర్తి అందుకున్నారు. ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, కాకినాడ డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి, డిసిసిబి సిఇఒ ప్రవీణ్ కుమార్ సమక్షంలో అవార్డు అందుకున్నట్లు, వారంతా సొసైటీ పని తీరును మెచ్చుకున్నట్లు కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ వల్లూరి వీరవెంకట సత్యనారాయణ, డైరెక్టర్ లు సరాకుల అబ్బులు, బోనగిరి సూర్యారావు, సంఘ సభ్యులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన

పాల్గొన్న ప్రజాసంఘాలు

ప్రజావక్తి- యంత్రాంగం

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని ప్రజాసంఘాల ప్రజావేదిక పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం పట్టణాలు, మండలాల్లో విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం, సిఐటియు, ఎఐటియుసి, ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

అమలాపురం: విద్యుత్ స్మార్ట్ మీటర్లను పెట్టొద్దని ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ బారాలను వ్యతిరేకించాలని సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఎఐటియుసి వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి రైతుసంఘం రిటైర్డ్ ఉపాధ్యాయుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం అమలాపురం విద్యుత్ ప్రధాన కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్‌సి ఇళ్ళ వెంకటేశ్వరరావు హజరయ్యారు గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తుందని అధిక విద్యుత్ ఛార్జీలు పెంచుతుందని వాటిని తగ్గించాలని బాదుడే బాదుడు అని పిలిపిచ్చి వ్యతిరేకించిన నేటి కూటమీ ప్రభుత్వం నారా లోకేష్ ఇప్పుడు అదే ఒప్పందాలను కనీసం మార్పు చేయకుండా అమలు చేస్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. అదాని కంపెనీలు సెకీ తో చేసుకున్న ఒప్పందాలను తక్షణం రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవటానికి ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. తక్షణం స్మార్ట్ మీటర్లు పెట్టే ఆలోచనని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ప్రజల చైతన్యవంతంగా వీటిని తిప్పి కొట్టాలని ప్రజలకి విజ్ఞప్తి చేశారు. ఎపి రైతు సంఘం కార్యదర్శి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒకవైపున మిగులు ఉందని చెబుతూనే అదనపు సర్దుబాటు ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని అన్నారు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెంవెంకటేశ్వరావు , సిపిఐ జిల్లా కార్యదర్శి దేవరాజేంద్ర ప్రసాద్, ఎఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కె.సత్తిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు మామిడిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ ప్రజలు ఎక్కడికక్కడ తిరుగుబాటు చేయాలని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ప్రభుత్వం దిగివచ్చే వరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలని ప్రజలు ప్రజాసంఘాలు వామపక్షాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఈ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జరుగు పోరాటంలో ఐక్యంగా ఉమ్మడిగా కలిసికట్టుగా రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు వాసంశెట్టి సత్తిరాజు సఖిలే సూర్యనారాయణ, పాము బాలయ్య, నిమ్మకాయల వెంకటేష్, కె.శంకర్, పూటాల వెంకటేష్, మోక శ్రీనివాసరావు, కె.శంకర్, శీలం వెంకటేష్, కాళ్ల భీమరాజు, గూడాల వెంకట రమణ, ఒలిశెట్టి శంకర్, జి మురి దితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా (ఇన్‌సెట్)లో వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సఖినేటిపల్లి : ఆదాని కంపెనీ ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ విద్యుత్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయాలని వామపక్ష సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం సఖినేటిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఐ, సిపిఎం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను పెట్టొద్దని, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై వేస్తున్న విద్యుత్ బారాలను వ్యతిరేకించి సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు గెద్దం ప్రభాకర్ రావు, కొల్లాబత్తుల పుల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ప్రజలపై విద్యుత్ చార్జీల నిలువు దోపిడి ఆపాలని, ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఎఐకెఎంఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ తదితరులు మాట్లాడుతూ బలవంతంగా బిగిస్తున్న స్మార్ట్ మీటర్ల తక్షణమే నిలుపుదల చేయాలని, ట్రూ-ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ భారాలను ప్రజలపై మోపొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో . రామచంద్రపురం సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దిరెడ్డి రాము, ఎఐకెఎంఎస్ నాయకులు వి. భీమా శంకరం, ఎ. కష్ణ, సిఐటియు నాయకులు సత్తిబాబు, నాగరాజు, వెంకటరావు, ఆదిలక్ష్మి, ఎఐటియుసి నాయకులు జి.రాజు, బి.సత్యనారాయణ, ఎ.మాచవరం, మీసాల గోపి, ఎన్‌వివి. సత్యనారాయణ, మహిళా సమాఖ్య నాయకురాళ్లు ఎస్.శారదాదేవి, వై.నాగమణి, ప్రజానాట్యమండలి నాయకులు ఎం. ప్రేమానందం, వి. రాంబాబు, కె. చంద్ర రావు, రాజారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** స్మార్ట్ మీటర్స్ కు వ్యతిరేకంగా సిఐటియు,ఎఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం రాజోలు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు అనేవి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదాని, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా ప్రజల జోబికి చెల్లి చేసి విద్యుత్తుపై విపరీతంగా చార్జీలు వేసి ప్రజలను దోచుకునే ప్రయత్నం అని తెలియజేశారు. అత్యంత ప్రమాదకరమైన ఈ స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిహెచ్.సూర్యప్రకాశరావు, బుంగ సత్యనారాయణ, పీతల రామచంద్రరావు,త ాడి శ్రీరామూర్తి, యార్లగడ్డ శ్రీరాములు, ఎఐటియుసి నాయకులు దేవ సురేష్, పులెళ్ల ఆనంద్, వెం కట్ తదితరులు పాల్గొన్నారు.



సఖినేటిపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసనలు



రామచంద్రపురం పట్టణంలో ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష పార్టీ లు



రాజోలు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా

కార్టూ'నిజం'



వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

వాట్సాప్ గవర్నెన్స్‌పై అధికారులు మంగళవారం ప్రజలుకు అవగాహన కల్పించేందుకు అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు.

ఆలమూరు: వాట్సాప్ గవర్నెన్స్ ను తప్పక వినియోగించుకోవాలని ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. ంతలూరు, పెదపల్ల గ్రామాలలో ఆయన ఆధ్వర్యంలో ప్రజల చేతిలో ప్రభుత్వం(మనమిత్ర)పై ప్రత్యేక అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు మార్గాని కరుణ యేసు, ఏడిద సత్య శ్రీ మెహర్ ప్రసాద్, కార్యదర్శులు వి.వేణి, వీరన్న చౌదరి, నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్, వైట్ల గంగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** వాట్సాప్ గవర్నెన్స్‌బీళి మండలంలోని గ్రామాలలో అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ డి.చిన్నబ్బులు, ఎఒ రామ స్వరూప్, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** కామనగరువు గ్రామపంచాయితీ పరిధిలో ప్రజల చేతిలో ప్రభుత్వం - వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి సర్పంచ్ నక్కా అరుణకుమారి ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు,వార్డు సభ్యులు నాగేశ్వరావు, చొల్లంగి శ్రీను,నీటి సంఘం అధ్యక్షులు రాజులపూడి వెంకటేశ్వరరావు, టిడిపి గ్రామ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఆర్ఎస్ఎస్. సూరపరాజు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** అంగర గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ప్రజలచేతిలో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, ఇఒపిఆర్‌డి ఆర్.మోహన్, ఉప సర్పంచ్ యర్ర వీరన్న బాబు, ఎంపిటిసి సభ్యుడు అడ్డాల శ్రీనివాస్, పడమర కండ్రిక సహకార సొసైటీ ఛైర్మన్ పుత్సల శ్రీనివాస్, జనసేన నాయకులు పిల్లా బసవరాజు,. పంచాయతీ,సచివాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 9552300009 ఒక నెంబర్ తో 200కి పైగా సేవలు పొందవచ్చునని అన్నారు. వీటి సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. **పి.గన్నవరం:** (వాట్సాప్ గవర్నెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ జి.ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. పి.గన్నవరంలో సర్పంచ్ బొండాడ నాగమణి అధ్యక్షతన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం వాట్సాప్ నెంబర్ క్యూ ఆర్ కోడ్ వంటి వాటితో యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ యాప్ సుమారు 200 లావాదేవీలు ఫిర్యాదులు ఇతర అంశాలు వంటివి తీసుకోవచ్చున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎన్‌వివి.సత్యనారాయణ మూర్తి, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ఆంగన్ వాడీ ఉద్యోగులు, డ్వాక్రా యానిమేటర్‌లు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, పాల్గొన్నారు. **అయినవిల్లి :** దేశంలోనే తొలిసారిగా ఎపి లో వాట్సాప్ గవర్నెన్స్. 9552300009 .ఒక్క నెంబర్ 200 కి పైగా సేవలు ఏ విధంగా ఉపయోగించాలనే దానిపై విలస గ్రామంలో అవగాహన కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ ధనలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ర్యాలీగా డోర్ టు డోర్ వెళ్లి ఈ కార్యక్రమం గురించి తెలియ జేశారు కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యుడు కుప్పాల రాంబాబు, టిడిపి రాష్ట్ర ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్, హైస్కూల్ ఛైర్మన్ అమలకట్ట చక్రవర్తి, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



పిగన్నవరంలో నిర్వహించిన ర్యాలీలో ఎంపిడిఒ, సర్పంచ్ తదితరులు



విలసలో ప్రజల చేతిలో ప్రభుత్వంపై అవగాహనా ర్యాలీ

నేరాలు ఘోరాలు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

వ్యాన్‌లో తరలిస్తున్న 3,631 కేజీల పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా సివిల్ సప్లయి అధికారి సత్యనారాయణరాజు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో సోమవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో డిఎస్ఒ సత్యనారాయణ రాజుతోపాటు, ప్రత్తిపాడు సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్ నాగబాబు, సిబ్బంది జగ్గంపేట రోడ్డులో మాటు వేశారు. ఆ సమయంలో ఒక వ్యాన్‌లో జగ్గంపేట నుంచి గోకవరం వైపు వెళ్తున్న వ్యాన్‌ను నిలుపుదల చేసి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో 3,631 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని రామవరం వద్ద గల గొడౌన్‌కు తరలించారు. అనధికారికంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులపై 6ఎ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు.

సారా విక్రేతపై పీడీ యాక్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

సారా విక్రయంలో పలుమార్లు పట్టుబడి అధికారుల హెచ్చరికలను భేఖాతరు చేస్తున్న మహిళపై పీడీ యాక్ట్ మేరకు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.రామ్మోహన్‌రావు తెలిపారు. మండలంలోని పంద్రవాడ గ్రామానికి చెందిన గెద్దాడ రాఘవ సారాను అమ్మడం ఒక వృత్తిగా చేస్తుకుందని తెలిపారు. 2023 నుంచి ఇప్పటివరకు 6 సారా కేసుల్లో పట్టుబడినట్టు తెలిపారు. ఆమె తరచుగా ఇదే వ్యాపారం చేస్తుందన్నారు. పలుమార్లు పట్టుబడినా సారా అమ్మకాలు మానడం లేదన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా కలెక్టర్ ఆమెపై పీడీ యాక్ట్ నమోదుకు ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. దీంతో ఆమెను మంగళవారం రాజమహేంద్రవరం ప్రత్యేక మహిళా కారాగారంలో అప్పగించినట్టు తెలిపారు.



ఆర్‌డిఒ కార్యాలయం వద్ద పాత్రికేయుల ధర్నా

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం రామచంద్ర పురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిలకు వినతిపత్రం అందజేశారు. ముందుగా ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిధిలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ధర్నా చేశారు. కొత్త అక్రిడేషన్లు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్ పథకం, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకం జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ అమలు చేయాల న్నారు. కార్యక్రమంలో రామచంద్రపురం మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్.దేవానంద్, జిల్లా కార్యదర్శి, కాటే భీమ శంకరం, ఉపాధ్యక్షులు బోడపాటి ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు కె.కనక రత్నం, కార్యదర్శి నరాల రాధాకృష్ణ, ఎపిఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుబ్బల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నరసింహమూర్తి వర్ధంతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగరలో డాక్టర్ కొండమూరి నరసింహమూర్తి అయిద వర్ధంతిని మంగళవారం పిఎంపిల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పిఎంపిల రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో రామచంద్రపురం అమత రక్ష ఆసుపత్రి అధినేత డాక్టర్ రఘువీర్ కాంత్ మాట్లాడుతూ ౦ండలంలోని గ్రామాల్లో పేదలకు ప్రాథమిక వైద్య సేవలు చేసి అనేక మంది ప్రాణాలు నిలబెట్టిన ప్రాణదాతని కొనియాడారు. కార్యక్రమంలో అంగర గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగుమళ్ల వెర్రియ, అంగర సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, పిఎంపి అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, ఎంపిటిసి సభ్యుడు అడ్డల శ్రీనివాస్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ అయిల మహేష్, తదితరులు, పాల్గొన్నారు.

ఎంఎల్ఎ పెద్దిరెడ్డిని కలిసిన జగ్గిరెడ్డి

ప్రజాశక్తి - రావులపాలెం

అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మంగళవారం ఎంఎల్ఎ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసేందుకు మంగళవారం విచ్చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మాజీ ఎంఎల్ఎ, వైసిపి జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి కలిశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు కర్రి నాగిరెడ్డి, సర్పంచ్ గోవింద క్రష్ణారెడ్డి,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పగిలిన పైప్‌లైన్.. తాగునీరు వృథా

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గోదావరి జలాలను శుద్ధి చేసి స్వచ్ఛమైన జలాలను అందించాలని లక్ష్యం నేటికీ నెరవేరలేదు. రూ.13 కోట్లతో నిర్మించిన ఈ మంచినీటి పథకానికి అడుగడుగునా ఆటంకం కలుగుతోంది. బొబ్బర్లంక నుంచి ఉచ్చిలి వరకు వేసిన పైప్ లైన్ ఏదో ఒకచోట తరచూ పగిలి తాగునీరు వృథాగా పోవడంతో పూర్తిస్థాయిలో మండలంలోని 17 గ్రామాల ప్రజలకు శుద్ధి చేసన గోదావరి జలాలు అందడం లేదు. మంగళవారం మండలంలోని పేరవరం పిరమిడ్ కి వెళ్లే రోడ్డులో పైప్లైన్ పగిలి తాగునీరు వృథాగా పోతోంది.


వృథాగా పోతున్న తాగునీరు

ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్రంలో ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పింఛనర్లు 13 లక్షల మంది ఉన్నారని, వీరందరికీరూ. 25 వేల కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మద్దాల బాపూజీ డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కులు బాధ్యతలు తెలియజేసేందుకు, వారిని పోరాటంలో కార్యోన్ముఖులను చేసేందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాశీభట్ల రామ సూర్య నారాయణ పిలుపుమేరకు ఉద్యోగులను ఐక్యం చేసేందుకు.. టీ. తాగుతూ... మాట్లాడకుందాం.. పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మేరకు రామచంద్రపురం తాలూకా కమిటీ అధ్యక్షులు జి. శ్రీమన్నారాయణ అధ్యక్షతన పట్టణంలో మంగళవారం సమావేశం జరిగింది. బాపూజీ మాట్లాడుతూ ఉద్యోగులందరికీ నాలుగు డిఎలు, ఐఆర్, బకాయిలు ఉన్నాయని, సరేండర్ లీవుల బకాయిలు చెల్లించడం లేదని, ఐదు సంవత్సరాలు దాటిన నేటికీ పిఆర్‌సి కమిటీ ఏర్పాటు చేయలేదన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఇతర సంఘాలు పోరాటం లేదని, అందుకే ఎపిజిఎ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో ఆగస్టు 5వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ ఉద్యోగులతో కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రభుత్వం బకాయిలు ఎంత చెల్లించాలో నిర్ధారించాలని, ఆ బకాయి డబ్బులు ఎంత ఇవ్వాలో ఉద్యోగి సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ఆ ఉద్యోగి కోరుకున్న మేరకు ఆ ప్రాంతంలో ప్రభుత్వ స్థలం ఉంటే ఇండ్ల స్థలంగా ప్రభుత్వం ఇవ్వాలని, ఇళ్ల స్థలం వద్దన్న ఉద్యోగికి బ్యాంకు ఫిక్స్ డిపాజిట్ బాండ్ లో పేర్కొన్న విధంగా ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయి ఎప్పటిలాగా చెల్లిస్తారో ప్రభుత్వం రాతపూర్వకంగా రాసి సూరిటీ బాండ్ ఇవ్వాలని బాపూజీ విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉన్న అన్ని ప్రభుత్వ డిపార్ట్మెంట్ల ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు జి. శ్రీమన్నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.సుబ్బలక్ష్మి, కార్యదర్శి పైడిమల్ల సత్తిబాబు, పంపన విస్సు మూర్తి, కరుణమ్మ, చీకట్ల వీరాంజనేయులు సత్యవతి, దుర్గమ్మ, దుర్గ,శ్రీనివాస్, సత్తిబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన వైద్యసిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర పిహెచ్‌సి వద్ద మంగళవారం బదిలీపై వెళ్లిన వైద్య సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ పిఎస్‌ఎస్‌డి.రత్నకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. అనంతరం పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఇటీవల బదిలీపై వేరే ప్రదేశాలకు వెళ్లిన వైద్య సిబ్బంది బి.శ్యామల రాణి, పి.ఝాన్సీ భాయ్, ఎం.దేవి, జివివి.లక్ష్మి, ఎఎన్ఎం గ్రేడ్ 3 నుండి ఎంపిహెచ్ఎ(ఎఫ్)గా ప్రమోట్ కాబడిన పి శిరోమణి, సిహెచ్.దుర్గ, సిహెచ్ దేవీలను పూలమాలలు వేసి శాలువాలు కప్పి జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పారామెడికల్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, ఎంపిహెచ్ఇఒ జె. మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ విజిటర్ మేరీ మణి, హెల్త్ సూపర్‌వైజర్ నాని బాబు, ల్యాబ్ టెక్నీషియన్ అలీ, స్టాఫ్ నర్స్ బంగారు పాప, ఫార్మసిస్ట్ ప్రిస్కిల్లా, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

లైన్‌మ్యాన్ రాజేష్ కుమార్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర గ్రామానికి చెందిన బళ్ళ జీవన రాజేష్ కుమార్ లైన్‌మ్యాన్‌గా పనిచేస్తూ పలు సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయనను మంగళవారం పలువురు అభినందించారు. ప్రేమ స్ఫూర్తి సహాయ పరిచర్య ద్వారా చేస్తున్న బ్లడ్ డొనేషన్ క్యాంప్స్, ఐ క్యాంప్స్, మండపేట పట్టణంలో రహదారి వెంబడి ఉన్న 25 మంది వృద్ధులకు భోజన పంపిణీతో పాటు మరిన్ని సమాజ సేవ కార్యక్రమాలు చేస్తున్న రాజేష్ కుమార్‌ను ఇటీవల కాకినాడలో జరిగిన యువసేన స్వచ్ఛంద సేవా సమితి యానివర్సరీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆ సంస్థ డైరెక్టర్ సతీష్ చేతుల మీదుగా సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్‌కుమార్ ప్రజాప్రతినిధులు తదితరులు అభినందించారు.

నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

తిరుపతికి చెందిన కాగిత వెంకట రమణారావు, స్నేహలత దంపతులు, కుమారుడు సాధు విశృత మహాదేవ నంద, వారి కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు మంగళవారం రూ.10వేలు అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. అమలాపురం రూరల్ ఈదరపల్లికి చెందిన రంకిరెడ్డి శ్రీను, సత్యవతి దంపతులు వాణి, వీణ పుట్టిన రోజు పరిష్కరించుకుని అన్న ప్రసాద ట్రస్ట్ కు రూ 10వేలు విరాళాలు సమర్పించారని తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు స్వామివారి చిత్రపటం లు, ప్రసాదం అందజేశారన్నారు.

జనార్ధన స్వామి ఆలయ ఛైర్మన్‌గా రాంబాబు

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరులో జనార్ధన స్వామి ఆలయ ఛైర్మన్ గా జనసేన మండల ప్రధాన కార్యదర్శి ఆలమూరుకు చెందిన బైరిశెట్టి రాంబాబు నియమితులయ్యారు. సభ్యులుగా అయినవిల్లి వీర వెంకట సత్య నారాయణ మూర్తి, కట్టా శ్రీనివాస్, ద్విభాష్యం సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి తదితరులు నియమితులయ్యారు. ఎక్స్ అఫీషియో సభ్యునిగా అర్చకులు ఖండవల్లి సత్య ప్రభాకరాచార్యులు వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్‌కు రాంబాబు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

ఎంఎల్‌సి తోటకు నాయకుల అభినందన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రాష్ట్ర సబార్డినేట్ కమిటీ ఛైర్మన్ గా ఎన్నికైన మండపేట వైసిపి ఇన్‌ఛార్జి, ఎంఎల్‌సితోట త్రిమూర్తులను మంగళవారం మండపేట పార్టీ కార్యాలయంలో కపిలేశ్వరపురం మండలం ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోటను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు గూటం సత్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యుడు అబ్బు, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, వైస్ ఎంపిపి గున్నం భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మండలంలో మొక్కతోట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లెల్ల వెంకటపతి రాజు(67) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొద్దినెలలుగా అనారోగ్యం బాధపడుతున్నారు. వైసిపి ఇన్‌చార్జి గొల్లపల్లి సూర్యారావు తదితరులు వెంకటిపతిరాజు పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మృతికి నివాళులు అర్పించారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - కొత్తపేట

ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు అధిక లాభాలను సాధించవచ్చునని కొత్తపేట సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంవి.రామారావు అన్నారు. విఎఎ, విహెచ్‌ఎల పిఒటి శిక్షణలో భాగంగా రెండవరోజు కొత్తపేట మండలం లోని యేలిశెట్టివారి పాలెం నందు కొత్తపేట సబ్ డివిజన్‌లోని ఆర్‌ఎస్‌కె ఇన్‌ఛార్జిలు అందరికీ శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - రావులపాలెం

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్ లెక్చరర్ గెస్టు ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్‌వి. సూర్యనారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న సాయంత్రం 5గంటలతో దరఖాస్తుల గడువు ముగుస్తుందన్నారు. ఇంటర్వ్యూ తేదీ తరువాత తెలియచేస్తామని ఆశక్తి కలవారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

వెంకటపతి రాజాకు ఎంఎల్‌సి నాగబాబు అభినందన

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

రాజోలు నియోజకవర్గానికి చెందిన జనసేన నేత యనుమల వెంకటపతి రాజాను పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడి గెలిచారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల సభ్యుడు, ఎంఎల్‌సి నాగబాబు అభినందించారు. ఈ మేరకు జనసేన పార్టీ అఫీషియల్ ఫేస్‌బుక్ పేజీలో పార్టీ అధ్యక్షుల కార్యదర్శి పి. హరి ప్రసాద్ లేఖను మంగళవారం విడుదల చేశారు. కేశవ దాసు పాలెం గ్రామానికి చెందిన యెనుమల వెంకటపతి రాజా లండన్ లో ఉంటూ స్థానిక సామాజిక రాజకీయ అంశాలపై పోరాడుతూ ఉంటారు. తీర ప్రాంత గ్రామాలలో ఒఎన్‌జిసి కార్యక్రమాల కారణంగా కాలుష్యం ఏర్పడుతుందని, అయన చెన్నైలో గల నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసి రూ. 22.78 కోట్లను పెనాల్టీ రూపంలో సాధించారు. ఈ సొమ్ములను స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తున్నారు.

పింఛన్ నిలిపివేతపై మహిళ ఆవేదన

ప్రజాశక్తి - అంబాజీపేట

రాజకీయ కారణాలతో తన వికలాంగ పింఛన్ నిలిపివేశారని వక్కలంక గ్రామానికి చెందిన కొప్పిశెట్టి నాగలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ తన పెద్ద కుమారుడు ప్రతిపక్ష పార్టీలో క్రియాశీలక కార్యకర్త అయినందు వల్లే కక్ష సాధింపు చర్యలలో భాగంగా పింఛన్ నిలిపివేశారన్నారు. మండల పరిషత్ కార్యాలయ ప్రోద్బలంతో సచివాల యం సిబ్బంది పింఛన్ ఇవ్వకుండా కూటమి నాయకులు అడ్డుకున్నారని ఆరోపించింది. దీనిపై పంచాయతీ కార్యదర్శి వి.తాతాజీని వివరణ కోరగా సాంకేతిక కారణాలతో పింఛన్ ఇవ్వలేకపోయామని, ఆగస్టు నెల పెన్షన్‌ను వచ్చే నెలలో కలిపి ఇస్తామన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం ఉండ్రాజవరం మండలం వెలగదుర్రుకు చెందిన ముదునూరి సతీష్ వర్మ, పుష్పవతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళాన్ని డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. దాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

IN THE COURT OF THE 6th ADDL. DISTRICT JUDGE: KAKINADA
A.S. 105/2022

Between:-
Reddy Sridevi ...**Appellant**
And
Ravindra Kumar Jain and others ...**Respondents**

R-2. Kada Baburao, S/o. Veeranna, 42 yrs, Uppada, U.Kothapalli (M), (2nd defendant)

Please take notice that the Appellant, has filed the appeal against the decree in suit, and the matter was posted for your appearance on **08-09-2025** at **10 AM** if you fail to appear before the Hon'ble, court the matter will be decide Ex-party.

Hg:08-09-2025
(by order of the court)
A.V.Ch.S.S.Murthy,
Sri D. ASHOK Kumar,
Advocates, Ashok Nagar, Kakinada
Cell.9848338335

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా మరియు సెషన్సు జడ్జి వారి కోర్టులో
I.A. 410/2021, O.S. 77/2021

Between :
Jami Satyanarayana and Others ...Plaintiffs/Petitioner
and
Palakodeti Radha Krishna and Others ...Defendants/Respondants
To
Respondant 3: Palakodeti Sankara Bharadwaj, S/o. Radha Krishna, R/o. Palakodeti Gardens, Palacherla Road, Gadala, Korukonda Mandal, E.G.Dt., (RJY J.C.J)

పై నెంబరు దావాలో 3వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు వంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.11-09-2025 తేది వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

అద్దేపల్లి మురళీధర్
పిటీషనరు తరపు అడ్వకేట్
ప్రతాప్ నగర్, కాకినాడ
కాకినాడ. ది.04-08-2025 సెల్: **9849170270**

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా మరియు సెషన్సు జడ్జి వారి కోర్టులో
O.S. 77/2021

Between :
జామి సత్యన్నారాయణ & అదర్స్ ...వాదులు/Plaintiffs
మరియు
పాలకోడేటి రాధాకృష్ణ & అదర్స్..ప్రతివాదులు
To
Defendant ప్రతివాది 3: Palakodeti Sankara Bharadwaj, S/o. Radha Krishna, R/o. Palakodeti Gardens, Palacherla Road, Gadala, Korukonda Mandal, E.G.Dt., (RJY J.C.J)

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నమన్లు వంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.11-09-2025 తేది వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

అద్దేపల్లి మురళీధర్
వాది తరపు అడ్వకేట్
ప్రతాప్ నగర్, కాకినాడ
కాకినాడ. ది.04-08-2025 సెల్: **9849170270**

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ వారి కోర్టులో)
OS.No.91/2024

వాది శ్రీ శిరికొండ శ్రీనివాసరావు, S/o.లేటు పుల్లారావు, D.No.1-871, కొవ్వూరుపాడు, గోపాలపురం మండలం,E.G.Dt.
మరియు
ప్రతివాది శ్రీ గుళ్ళపూడి రవికుమార్ S/o.రామకృష్ణ, వయస్సు 50సం॥, హిందూ, వ్యాపారం, D.No.1-57, కొవ్వూరుపాడు, గోపాలపురం మండలం, E.G.Dt.

యీ నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు కోర్టు ద్వారాను రిజిష్టర్డ్ పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపించినన్నూ అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన వేయడమైనది. యీ నెంబరు ప్రతివాది అయిన శ్రీ గుళ్లపూడి రవికుమార్ S/o.రామకృష్ణ కొవ్వూరుపాడు అనువారు **ది.13-08-2025వ** తేదీన ఉదయం **గం॥10.30లకు** శ్రీ కోర్టువారు పిలిపించే టైముకు స్వయంగా కానీ ప్లీడరుగారి ద్వారా కానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు ఉన్నయెడల తెలియ పరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమగును.

వాయిదా 13-08-2025
సి. హెచ్.నాగకుమార్ B.Sc.BI
అడ్వకేట్,కొవ్వూరు,తూ॥గో॥జిల్లా
సెల్.944098514

IN THE COURT OF THE HON'BLE ADDL DISTRICT AND JUDGE:KAKINADA
I.A.439 of 2025 in A.S.S.R. 1009 of 2025

Between:
1) Nalla Ganga Bhavani,
2) Nalla Venkata Ramana
3) Nalla Satish
...Appellant's/Petitioner's
and
Patnala Govinda Raju,
S/o. Rama Murthy, age 46 years, Occ:Business, R/o.D.No.52.11.71/3, Padmanabha Nagar, Jagannaickpur, Kakinada, E.G.Dist. A.P.
...Respondent

పై నెంబరు I.A. No. 439/2025 లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు వంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషన్ **ది. 19-08-2025నకు** వాయిదా అయివున్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై నెంబరు పిటీషన్ తమ పరోక్షమున తీర్మానం చేయబడును అని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||
రెడ్డి అన్నవరం, అడ్వకేట్
గొల్లపాలెం, కాజులూరు మండలం,
కాకినాడ జిల్లా., Cell: 9553331888

మహారాజశ్రీ 9th అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జివారి కోర్టులో
IA.587/2019,OS.70/2018

పిటీషనర్/వాది శ్రీ యలమాటి మోహన రావు S/o. వెంకటరావు, వయస్సు 65సం॥ పురుషుడు, హిందూ, వ్యవసాయం, D.No.4-20, పశివేదల, కొవ్వూరు మండలం,
మరియు
రెస్పాండెంట్లు/ప్రతివాదులు
1) శ్రీ చెరుకూరి వెంకటేశ్వరరావు S/o.లేటు వెంకటరావు వయస్సు 59 సం॥, పురుషుడు, హిందూ, వ్యాపారం, D.No.23-14-4/1A, శ్రీరామ్‌నగర్, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా,
2) శ్రీమతి ఓరుగంటి నీలిమ W/o.సుదీర్, హిందూ, వయస్సు 25సం॥స్త్రీ Hose Wife C/o.ఓరుగంటి సూర్యారావు,బిసైడ్ సిటీ కేబుల్ ఆఫీసు,కొవ్వూరు
3) శ్రీమతి చెరుకూరి నాగకుమారి, W/o.వెంకటేశ్వరరావు, వయస్సు 59సం॥లు,హిందూ,Hose Wife D.No.3-14-14/1A శ్రీరామ్‌నగర్, రాజమండ్రి
4) శ్రీ చెరుకూరి వీరేంద్రనాద్, S/o.వెంకటేశ్వరరావు,వయస్సు26సం॥లు,హిందూ,వ్యాపారం,పురుషుడు, D.No.23-14-14/1A శ్రీరామ్‌నగర్, రాజమండ్రి

పైనెంబరు IA537/2019,OS70/2018 లో 2వ రెస్పాండెంటుకు నోటీసు కోర్టు ద్వారాను రిజిష్టర్డ్ పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపించినన్నూ అమలు జరుగనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీప్రకటన వేయడమైనది.

యీ నెంబరులో 2వ రెస్పాండెంటు అయిన శ్రీమతి ఓరుగంటి నీలిమ W/o.సుదీర్ కొవ్వూరు అనువారు ది.19-08-2025వతేదీ ఉదయం 10.30లకు శ్రీ కోర్టు వారు పిలిపించే టైముకు స్వయంగా కానీ,ప్లీడరు గారి ద్వారాకాని హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలియపరచుకొనవలెను, లేనియెడల మీపరోక్షమున తీర్మానించడమగును.

వాయిదా 19-08-2025
సి. హెచ్.నాగకుమార్ B.Sc.BI
అడ్వకేట్,కొవ్వూరు,తూ॥గో॥జిల్లా
సెల్.944098514

In the Court of the III Additional Senior Civil Judge at Kakinada
H.M.O.P. No. 17/2025

Between:
Koyyala Jaya Lakshmi ***...Petitioner***
AND
Koyyala Durga Malleswara Rao ***...Respondent***

To:
Koyyala Durga Malleswara Rao, S/o. Naga Raju, Private Employee, R/o. Sanjaya Nagar, Near FCI Godown, Dhawaleswaram, Rajahmundry.

పై నెంబరు కేసులో పిటిషనరు, రెస్పాండెంటు అయిన మీపై వివాహము రద్దుచేయమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు కేసులో రెస్పాండెంటు అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-08-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బి.రామలింగశర్మ
వి.సి.వి.ఎస్.ఎల్. అన్నపూర్ణ
అడ్వకేట్స్, సర్పవరం జంక్షన్
కాకినాడ, సెల్: 9948269699

PUBLICATION
UNDER OR 21, R64 & 66
IN THE COURT OF THE HON'BLE IIND ADDL DIST JUDGE ATAMALAPURAM
EP No. 3 of 2025 In OS No. 2of 2024

Between:-
Tatavarthi Suryanarayana Rao ...DHr
Vs
Kolluri Satish ...JDr
To
JDr: Kolluri Satish, S/o. Bulli Hanumantha Rao, D No 11-2-32, Down side of Black Bridge Area, Amalapuram-533 201

The above named Decree Holder instituted the above E P against you for the sale of schedule property, and the same stands posted to 01-09-2025 at 10.30 A.M. for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

(by the orders of the Hon'ble court)
DVVSMurthy
Advocate
Amalapuram Amalapuram
Dt.30-07-2025 Cell.9848344577

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE SENIOR DIVISIONAMALAPURAM
I A No 146 of 2022 In I A No 52 of 2023 In OS No 113 of 2018

Between:-
Marri Chittibabu ...Petitioner/plaintiff
Vs
5. Kunche Balayogi, S/o. Subrahmanyam
6. Kunche Srinivasa Rao, S/o. Balayogi
7. Kuche Lakshmi Vara Prasad, S/o. BalayogiResidents of: Railway Quarters, Jhansi, U. P ...Respondents 5To 7

The above named petitioner/plaintiff has instituted the above I As 146 of 2022 & 52 of 2023 and the same stands posted to 18-08-2025 at 10.30 A M for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

(by the orders of the Hon'ble court)
DVVSMurthy
Advocate
Amalapuram Amalapuram
Dt.30-07-2025 Cell.9848344577

మహారాశ్రీ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) ముమ్మిడివరం వారి కోర్టులో
I.A.No.157/2025 in O.S.No.26/2019

Between:-
Jagadam Satyavathi and Others ...పిటీషనర్లు/వాదులు
And
Isukapatla Satrugnudu(died)and Others ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
To
R4. Devabathula Manga W/o.not known to the plkaintiffs Vilasa village of Ainavilli Mandal, Amp.Prl.Jr.C.J.

ఈ పై నెంబర్ పిటీషన్ ను పిటీషనర్లు మీ పై మిమ్మలిని దావాలో Isukapatla Satrugnudu వారసులుగా జాయిన్ చెయ్యమని మున్నగు పరిహారములు కోరుచూ వాదులు పై కోర్టులో పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసులు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా **13-08-2025వ** తేదీ అయిఉన్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం **10.30గం॥ని॥కు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెనన్నీ, అట్లు కాని యెడల మీ పరోక్షమందున తీర్మాణింపబడునన్నీ ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
కుచ్చర్లపాటి తాతంరాజు
గుత్తుల శ్రీనివాసరావు
Miss మట్ట రమ్య
ముమ్మిడివరం అడ్వకేట్స్,ముమ్మిడివరం
ది.2-08-25 9440041751,9440528135

మహాజరాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P.No.54/2016 in OS.No.1417/2012
(1st Addl.Senior Civil Judge,Visakhapatnam)

Between:-
1) బుంగా బేబి సరోజిని, భర్త.బుంగా వెంకటేశ్వర రావు, మురళీనగర్, విశాఖపట్నం
...పిటీషనరు-డి. హెచ్. ఆర్
And
1). జల్లి వెంకటేశ్వరరావు, తండ్రి. లేటు వీరన్న, డోర్‌నెం.4-110, తాడిగుంట మెరక, పేరూరు, తూ॥గో॥జిల్లా
2) జల్లి సత్యవతి, భర్త.వెంకటేశ్వరరావు, డోర్‌నెం.4-110, తాడిగుంట మెరక, పేరూరు, తూ॥గో॥జిల్లా.
...రెస్పాండెంట్లు-జె.డి. ఆర్‌లు

వేలం ప్రకటన

దావా డిక్రి బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్లు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వున్నటువంటి యీ దిగువ షెడ్యూల ఆస్తిని **ది.25-08-2025సం॥** తేదీన ఉదయం **గం॥10.30ని॥ల** నుండి అమలాపురం సివిల్‌జడ్జి(సీనియర్‌డివిజన్) వారి కోర్టులో వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొనదలచినవారు పిటిషనరు అడ్వకేటు గారిని గాని, కోర్టు అమీనావారిని గాని సంప్రదించి పాట షరతులు తెలుసు కొనవలెను.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం సబురిజిష్ట్రరీ, శ్రీ రామాంజనేయ నగర్, తాడిగుంట మెరక, పేరూరు గ్రామం, అమలాపురం మండలం, 35చ॥గ॥RCC.డాబా యిల్లు, డోరునెం.4-110 నకు హద్దులు.

తూర్పు : కొబ్బరితోట
పడమర : 9 అడుగులు రోడ్డు
దక్షిణం : వాది యిల్లు
ఉత్తరం : ముత్తాబత్తుల మంగమ్మ ఇల్లు

D.H.R.విలువ : రు.3,00.000/-
అమీనావిలువ : రు.3,50,000/-

దొమ్మేటి వెంకటేశ్వరరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
అమలాపురం

మహారాశ్రీ ముమ్మిడివరం సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.53/2024

Between:-
Matta Pooja Kiran ...వాది
And
Vinti Ramachnadra Murthy ...ప్రతివాది
To
Vinti RamachandraMurthy, S/o.Venkateswara Rao, D.No.2-46, Nalla Cheruvu Village, Via Nedunuru Village Ainavilli Mandal, Amp.Prl.Jr.C.J.

ఈ పై నెంబర్ దావాను వాది మీ పై మీరు వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు బాకీ అసలు వాయిదాలు తాలూకు వసూలు మున్నగు పరిహారములు కోరుచూ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాతో పాటు మీపై వాది గారు మీ తాలూకు పిటీషన్ షేద్యూలు దాఖలా ఆస్తిని జప్తు చేయించమని కోరుచు **I.A.No.249/2024** పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మరియు **I.A.No.249/2024** పిటీషనులో మీకు నోటీసులు అమలు నిమిత్తం, మీ హాజరు నిమిత్తం వాయిదా **ది.19-08-2025వ** తేదీ అయి ఉన్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం **గం.10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షమందున తీర్మాణింపబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
కుచ్చర్లపాటి తాతంరాజు
గుత్తుల శ్రీనివాసరావు
Miss మట్ట రమ్య
ముమ్మిడివరం అడ్వకేట్స్,ముమ్మిడివరం
ది.2-08-25 9440041751,9440528135

మహారాశ్రీ అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.52/2019

Between:-
Bokka Venkata Srinivasa Rao ...వాది
And
Magapu Subba lakshmi and Others ...ప్రతివాదులు
To
D4. Magapu Venkata Lakshmi, D/o. Satyanarayana, Nandampudi Village, Ambajipeta Mandal, Amp.Prl.Jr.C.J

పై నెంబర్ దావాను వాది మీ పై మీ తండ్రి గారు వాది గారి వద్ద అప్పు తీసుకొని వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు బాకీ అసలు వాయిదాలు తాలూకు వసూలు మున్నగు పరిహారములు కోరుచూ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మీ హాజరు నిమిత్తం వాయిదా **ది.21-08-2025వ** తేదీ అయి ఉన్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం **గం.10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. అట్లుకాని యెడల మీ పరోక్షమందున తీర్మాణింపబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
కుచ్చర్లపాటి తాతంరాజు
గుత్తుల శ్రీనివాసరావు
Miss మట్ట రమ్య
ముమ్మిడివరం అడ్వకేట్స్,ముమ్మిడివరం
ది.2-08-25 9440041751,9440528135

బహిరంగ ప్రకటన

లేటు అల్లాడ జగ్గారాయుడు గారికి పిఠాపురం రెవిన్యూ మరియు మున్సిపాలిటీ ఏరియా లో గల దిగువ హద్దుల మధ్యస్థమైన యింటి స్థలము, జగ్గారాయుడు గారి అనంతరము వారి వారసులు అయిన వారి కుమారులు 1. భాస్కరరావు, 2. లేటు బాపన్న దొర మరియు 3. కోటేశ్వరరావు మరియు కుమార్తెలయిన, శంఖవరము మండలం నెల్లిపూడి కాపురస్థులు 4. ఆదట్ర సూర్య చక్ర రత్నం మరియు పిఠాపురం కాపు రస్తురాలు 5.లేటు బొలిశెట్టి సూర్య కాంతంలు సదరు ఆస్తికి హక్కుదారులు అయియున్నారు . సదరు ఆస్తిలో బొలిశెట్టి సూర్యకాంతం గారికి వచ్చిన 5 (అయిదు) వ వంతు అనిర్దిష్టపు వాటా ఆమె కుమార్తె అయిన గౌరిమణి అను నాకు రిజిష్టర్డ్ దస్తావేజు ద్వారా దఖలు పరచుట జరిగినది. విషయములు పై విధముగా ఉండగా, సదరు ఆస్తిలో 5 (అయిదు) సమాన వాటాలు ఉన్నవనే విషయమును మరుగున పెట్టి, వాటాకు సుమారు య. 0-07 సెంట్ల స్థలము వచ్చుటకు అవకాశం వున్నప్పటికీనీ , సదరు ఆస్తిలో య. 0-12 సెంట్ల స్థలము అమ్ముట లేదా డెవలప్మెంట్ లేదా లీజుకు యిచ్చుటకు ప్రయత్నించు చున్నటుల నా దృష్టికి వచ్చినది. సదరు ఆస్తిపై పన్నెండవ అదనపు జిల్లా జడ్జి, పిఠాపురం వారి న్యాయస్థానములో AS 235/2014 నందు రివిజన్ పిటీషన్ మరియు వాటాలు పంపకముల నిమిత్తం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, పిఠాపురం వారి న్యాయస్థానములో, FD నెం 2/ 2022 గా దావాలు పెండింగ్ లో కలవని ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియ లాగున యీ బహిరంగ ప్రకటన విడుదల చేయడమైనది సదరు ఆస్థి పై పై వారలందరు సమాన హక్కుదారులు అయియున్నందున, యింకనూ ఎవరి వాటాలు వారికి నిర్దిష్టబడి యుండనందున, సదరు ఆస్థి కొనుగోలు చేసిన లేదా డెవలప్మెంట్/ లీజుకు పొందిన అవి చెల్లనేరవనీ మరియు అవి నన్ను ఏవిధముగాను ప్రభావితము చేయవని తెలుపుకొనడ మైనది.

హద్దులు

కాకినాడ జిల్లా, పిఠాపురం సబ్ రిజిస్టరీ లో చేరిన, పిఠాపురం మండలము, పిఠాపురం రెవిన్యూలో చేరిన, పిఠాపురం మున్సిపాలిటీ లొ చేరిన, సర్వే నెంబరు 773-2, డోర్ నెంబరు1-3-55 కు చేరియున్న 1648 చదరపు గజములకు హద్దులు. **తూర్పు:-** మహాదాసు, మాగాపు, గణేసుల కేశవరావు ల ప్రహరీ గోడలు, **దక్షిణము:-** రాజావీధి కొంతమేర, నూలు సర్వేశ్వర రావు వగైరాలు **పడమర:-** పల్లెల సత్యవతి మరియు CMC వారి ఇండ్లు **ఉత్తరము :-** CMC హాస్పిటల్ కు వెళ్ళు రోడ్డు

బి.గౌరీ మణి
అడ్వకేట్, పిఠాపురం
9000287043